





# ఖైరతాబాద్‌లో భూ దందా

## రంగంలోకి దిగిన కలెక్టర్ హరి చందన

- డిడి 9 వరుస కథనాల నేపథ్యంలో విచారణ
- అక్రమాలు ఆక్రమణల గుట్టు విప్పే దిశగా కలెక్టర్ అడుగులు
- వెలుగులోకి రానున్న నకిలీ డాక్యుమెంట్ల వ్యవహారం
- బ్రాహ్మణ వాడి అక్రమాలపై ఆరా
- 210 సర్వే నెంబర్లో అక్రమ కట్టడాల నిగ్గు తేలనుందా?
- రూ. 100 కోట్ల ప్రభుత్వ భూమికి మోక్షం లభించేనా?
- రియల్టర్ బరితెగింపుకు కలెక్టర్ చెక్ పెట్టగలరా ?
- అడ్డదారిలో అమ్ముకున్న భూములు వెనక్కి తేగలరా..?
- కలెక్టర్ రంగప్రవేశంతో చర్చనీయాంశంగా భూదందా వ్యవహారం

**అప్పనంగా కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను ఆక్రమించే అనైతిక తంతుపై డిడి9 వార్త సంధించిన అక్షర యుద్ధం నేపథ్యంలో అక్రమాల నిగ్గు తేల్చే దిశగా అడుగులు పడుతున్నాయి .. హైదరాబాదులోని ఖైరతాబాద్ కేంద్రంగా ఓ రియల్టర్ బరితెగింపు వ్యవహారానికి సంబంధించి డిడి9 వార్తలో వరుస కథనాలు వెలుపడ్డాయి. ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి రూ 100 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని అడ్డదారిలో నకిలీ డాక్యుమెంట్లతో కైవసం చేసుకుని ఓ నిర్మాణ సంస్థకు దొడ్డిదారిలో విక్రయించిన వ్యవహారాన్ని వెలుగులోకి తెచ్చిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హరిచందన స్పందించారు. ప్రభుత్వ భూమికి శర గోపం పెట్టిన రియల్ ఎస్టేట్ వ్యాపారి వ్యవహారంపై విచారణకు రంగం సిద్ధమవుతోంది. దొడ్డిదారిలో ప్రభుత్వ భూములను అడ్డగోలుగా ఆక్రమించిన వైనంపై సీరియస్ గా ఉన్న కలెక్టర్ ఈ మొత్తం తతంగం పై నిగ్గు తెల్చే దిశగా విచారణకు ఆదేశించారు.**

**- డిడి9 వార్త, నిఘా విభాగం**

**డిడి9 వార్త, నిఘా విభాగం :** ప్రభుత్వ భూమిని తెగనమ్మి అడ్డదారిలో ఓ నిర్మాణ సంస్థకు అంటగట్టిన రియల్ ఎస్టేట్ వ్యాపారి బరితెగింపు చర్యలు నిగ్గు తేల్చే దిశగా జిల్లా కలెక్టర్ హరిచందన అడుగులు వేస్తున్నారు. రియల్టర్ భూ కబ్జా అక్రమాలు అడ్డగోలు దందాలను బహిర్గతం చేస్తూ డిడి 9 వార్త లో వచ్చిన కథనాలు చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వాన్ని మోసం చేస్తూ అవినీతి అధికారుల సహకారంతో రియాల్టర్ ఖైరతాబాద్ లోని బ్రాహ్మణవాడి సర్వేనెంబర్ 210లో 100 కోట్ల విలువగల ప్రభుత్వ భూమిని నకిలీ డాక్యుమెంట్ల ద్వారా కబ్జా చేశాడు. దొడ్డిదారిలో దొంగతనంగా కైవసం చేసుకున్న ఆ భూమిని వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థకు అంటగట్టి కోట్లు కొల్లగొట్టాడు. ఈ మొత్తం వ్యవహారానికి సంబంధించిన దొడ్డిదారి తంతును డిడి 9 వార్త వెలుగులోకి తెచ్చిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హరిచందన విషయాన్ని సీరియస్ గా తీసుకున్నారు. ప్రభుత్వ భూమి కబ్జా ఆక్రమణ అక్రమ కట్టడాలపై విచారణ చేసేందుకు సన్నద్ధమయ్యారు. రూ. 100 కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని స్వాహా చేసిన అంశంపై స్వయంగా విచారణ చేసేందుకు కలెక్టర్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఖైరతాబాద్ కేంద్రంగా సాగిన ఈ ఖతర్నాక్ దందా కు వివిధ శాఖలకు చెందిన అవినీతి అధికారులు పూర్తిగా సహకరించడంతో ఈ అక్రమం గుట్టుచప్పుడు కాకుండా విజయవంతమైందనే విమర్శలు ఉన్నాయి. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల జాయింట్ సర్వే రిపోర్ట్ లేకుండానే క్షేత్రస్థాయిలో స్థల పరిశీలన చేయకుండా అదనంగా 1027.61 చదరపు గజాల ప్రభుత్వ భూమికి కూడా అనుమతులు ఇచ్చినట్లు వస్తున్న ఆరోపణలపై అటు జిహెచ్ఎంసి అధికారులు ఇటు రెవెన్యూ ఇరిగేషన్ అధికారుల సైతం భారీ ఎత్తున ముడుపులు స్వీకరించి రియల్టర్కు కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిని స్వాహా చేసేందుకు సహకరించారనే విషయం తేటతెల్లమవుతుంది.గిఫ్ట్ డీడ్లు వారసత్వ భూముల పేరుతో ఈ అనైతిక దందాకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ భూమిని కైంకర్యం చేసేందుకు అక్రమార్కులు అన్ని రకాల అడ్డదారులను ఉపయోగించి ప్రభుత్వ భూమికి శఠగోపం పెట్టారు. ఈ నేపథ్యంలో ఈ అక్రమాల వ్యవహారంపై వచ్చిన కథనాలు చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దీనిపై విచారణకు సన్నద్ధమయ్యారు. కలెక్టర్ విచారణ నేపథ్యంలో ప్రభుత్వ భూమి ఖచ్చితంగా రక్షించబడుతుందని .విచారణ పారదర్శకంగానే జరుగుతుందని .. ఒత్తిళ్లకు తలొగ్గని పనితీరు ఉంటుందని .. అక్రమ కట్టడాలు ఆక్రమణలు నకిలీ డాక్యుమెంట్ల వ్యవహారాలపై కలెక్టర్ చర్యలు ఉంటాయనేది ప్రధాన చర్చ. ఈ నేపథ్యంలో కలెక్టర్ తీసుకోబోతున్న చర్యలు విచారణ తీరుపైనే అందరి దృష్టి ఉంది



